
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శుక్రవారం 2 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# అమరావతి.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్

- ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం కాదు
- ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్
- రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపం
- ఉగ్రవాదంపై పోరులో కేంద్రం తీసుకునే ప్రతి చర్యకూ అండగా ఉంటాం : సీఎం చంద్రబాబు

2







# అమరావతికి సహకరిస్తాం

ఏపీ కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలు... అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి

స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతం... వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి

చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు.. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది

"ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు... పవన్ జీ.. ఇది మనమే చేయాలి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. "దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది" అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. - మిగతా3లో

## భారతదేశానికి తలమానికం అమరావతి

- అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారు
- "గత ఐదేళ్లు అమరావతి రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు
- లాఠీ దెబ్బలు కూడా తిన్నారు.. అమరావతి రైతులు మరిచిపోలేని పోరాటం చేశారు
- అమరావతే ఏపీ రాజధానిగా ఉంటుందని ఆనాడు మాట ఇచ్చాం

2



# నరేంద్ర మోదీ ఓ మిస్సైల్



నమో దెబ్బకు.. పాకిస్తాన్ తోకముడవటం ఖాయం..

ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంది

పాకిస్తాన్ గీత దాటి, అమాయకులని చంపి చాలా పెద్ద తప్పు చేసింది

వంద పాకిస్తాన్‌లకు సమాధానం చెప్పగలిగే ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది

**అమరావతి**

ప్రధాని నరేంద్ర మోదీ కొట్టే దెబ్బకు.. పాకిస్థాన్ తోకముడవటం ఖాయమని మంత్రి నారా లోకేష్ అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునఃప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో చనిపోయిన కుటుంబాలకు నివాళు లర్పించారు. ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉందన్నారు. పాకిస్తాన్ గీత దాటి, అమాయకులని చంపి చాలా పెద్ద తప్పు చేసిందన్నా రు. ఒక్క పాకిస్తాన్ కాదు.. వంద పాకిస్తాన్‌లు వచ్చినా కూడా భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేవని

# వైసీపీ ప్రక్షాళన దిశగా అడుగులు

**విజయవాడ**

వైసీపీని ప్రక్షాళన చేసే పనిలో ఆపార్టీ అధినేత జగన్ తలమునకలయ్యారట. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో జగన్ అడుగులు ముందుకు వేస్తున్నారని ఫ్యాన్ పార్టీలో చర్చ నడుస్తోంది. సరికొత్త వ్యూహాలకు పదును పెడుతూ పార్టీని ముందుకు నడిపించాలని జగన్ డిసైడ్ అయ్యారట. ఇప్పటివరకు ఒక లెక్క..ఇప్పుడు ఒక లెక్క అన్నట్లుగా జగన్ పార్టీలో కీలక సంస్కరణలను చేపట్టబోతున్నారని పార్టీవర్గాల్లో టాక్ విన్పిస్తోంది. ఇకనుంచి పార్టీలో వికేంద్రీకరణ విధానం తీసుకురావాలని చూస్తున్నారట.వైసీపీలో దిగువ స్థాయి నుంచే పార్టీ ఎదగాలని వారే బాధ్యులుగా మారి సమర్థంగా పనిచేయాలని ఆయన గట్టిగా కోరుకుంటున్నారు. అందుకే మొన్నటి - మిగతా3లో




# దివ్యక్షేత్రం జయలక్ష్మీపురం

అమ్మకు మించిన దైవం లేదు

జయలక్ష్మీమాతా ఆరాధనోత్సవంలో శ్రీ శ్రీ శ్రీ గణపతిసచ్చిదానంద స్వామీజీ

భక్తులందరికీ ప్రసాదంగా రాగి సంగటి పంపిణీ









**(అంకుశం, ప్రతినిధిఅనంతపురం, మే 2):**

అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోనిజయలక్ష్మీపురం దివ్యమైన క్షేత్రమని, సమస్యలుంటే ఆశ్రమంలో పూజలు చేసుకోవాలని దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ భక్తులకు సూచించారు. స్వామీజీ మాతృమూర్తి జయ లక్ష్మీమాత ఆరాధనోత్సవం శుక్రవారం బొమ్మేపర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్వామీజీ మాట్లాడుతూ.. సమాజంలో అమ్మకు మించిన దైవం లేదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను ప్రేమించాల న్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు సేవా కార్యక్రమాలు చేపట్టేలా ప్రోత్సహించాలన్నారు. యువత అందరూ కూడా సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తనకు 15 ఏళ్లు వచ్చే నాటికి మా అమ్మ జయలక్ష్మీమాత అన్నీ నేర్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు స్వామీజీ రాగి సంగటిని ప్రసాదంగా అందించారు. అంతకుముందు ఆశ్రమంలో పలు రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జయలక్ష్మి పురంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కొంతమందికే స్వామీజీ - మిగతా2లో





# అమరావతికి సహకరిస్తాం..

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు.. "టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుంది" అన్నారు.

**పవన్ జీ.. ఇది మనమే చేయాలి..**

"ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు




చెబుతున్నా" అన్నారు. "ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుంది" అని చెప్పారు.

**కనెక్టివిటీకి కొత్త అధ్యాయం..**

"ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం" "వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీమాల్ అభివృద్ధి చేస్తున్నాం"

**విశాఖలో యోగా డేకు హాజరవుతా**

"విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు" అని ప్రధాని తెలిపారు.

# అమరావతి.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్

**అమరావతి:** ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.

**మోదీజీ.. ఉగ్రవాదంపై పోరులో మీకు అండగా ఉంటాం**

అమరావతి పునఃప్రారంభోత్సవ సభలో సీఎం మాట్లాడుతూ.. "ఇవాళ.. ఏపీ చరిత్రలో శాశ్వతంగా లిఖించదగిన రోజు. గతంలో మోదీయే అమరావతి పనులకు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లు రాజధాని నిర్మాణ పనులు ఆగిపోయాయి. మళ్లీ మోదీ చేతుల మీదుగానే పునఃప్రారంభమవుతున్నాయి. గతంలో మోదీని ఎప్పుడు కలిసినా చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. ఇటీవల కలిసినప్పుడు చాలా గంభీరంగా ఉన్నారు. పహల్గాంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధలో ఆయన ఉన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్రం తీసుకునే ప్రతి చర్యకూ అండగా ఉంటాం. మోదీకి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మోదీజీ.. మేమంతా మీకు అండగా ఉన్నాం. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ



చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు.

**కులగణనపై మోదీ నిర్ణయం గొప్పది**

"సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం" అని ప్రశంసించారు.

**వెంటిలేటర్ పైనుంచి బయటకు వచ్చాం..**

"2024 ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు చూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా" అన్నారు.

**ఉద్యమకారులకు నా సెల్యూట్**

అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు. మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారులందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# వైసీపీ ప్రక్షాళన దిశగా అడుగులు

-మొదటిపేజీ తరువాయి

పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో చేసిన సూచనలు..నేడు జిల్లా అధ్యక్షులు సమావేశంలో ఇస్తున్న దిశానిర్దేశం రెండింటిని పరిశీలిస్తే..పార్టీని నాయకులకే అప్పగిస్తున్నారన్న టాక్ పార్టీవర్గాల్లో విన్పిస్తోంది.జగన్ అధ్యక్షతన జరిగిన జిల్లా అధ్యక్షుల సమావేశంలో..పార్టీకి జిల్లా అధ్యక్షులే సర్వస్వం అన్నారట. మీరే పార్టీ..పార్టీనే మీరు అని క్లారిటీగా చెప్పేశారు. మీరే అన్ని రకాల బాధ్యతలు తీసుకోవాలని..ఎవరి కోసమో చూడొద్దని సూచించారు. మీకు ఎవరైనా ఆదేశిస్తారేమో అని ఎదురుచూడకుండా సొంత నిర్ణయాలు తీసుకోండి అని జగన్ ఫుల్ ఫ్రీడం ఇచ్చారట. జిల్లా పార్టీకి మీరే యజమానులు..మీ మాటే చెల్లుబాటు అవుతుంది.మీరే మొత్తం జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానాన్ని గెలిపించే బాధ్యత తీసుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జ్ తో కలుపుకుని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అసెంబ్లీ పరిధిలో రెండు వర్గాలు ఉంటే వారిని కో ఆర్డినేట్ చేసి సమస్యలను పరిష్కారించుకోవాలని సూచించారని సమాచారం. అంతేకాదు బాగా పనిచేయని ఇంచార్జిల విషయంలో కూడా ఒకటికి పదిసార్లు పరిశీలన చేసి..ఆ తర్వాత వారు దారికి రాకపోతే మార్చేసే విషయంలోనూ మీదే కీలకపాత్ర అన్నారు.జగన్ ఇంతలా వారి మీదనే ఎందుకు బాధ్యతలు మోపుతున్నారన్న చర్చ పార్టీ నేతల్లో మొదలైందట. పీఏసీ సభ్యులకూ ఇదే విధంగా సూచించారట. అలాగే జిల్లా అధ్యక్షుల విషయంలో ఈ విధంగానే చెబుతున్నారు. దీంతో జగన్ అధికారాలను వికేంద్రీకరించి పార్టీని గ్రాస్ రూట్ లెవెల్ దాకా తీసుకెళ్ళాలని అనుకుంటున్నారా అన్న చర్చ సాగుతోంది. పార్టీ అధినేత జగన్ అన్నీ ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నారని పార్టీ




నేతలు చెప్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తోంది.ఒకవైపు వైసీపీ ముఖ్య నేతలు వరుసగా అరెస్ట్ అవుతున్నారు. పైనున్న పెద్దలు దాకా కూడా ఈ అరెస్టులు రావచ్చు అన్న చర్చ సైతం పార్టీలో సాగుతోందట. అందుకే జగన్ అన్నీ చూసుకునే పార్టీని సమిష్టిగా నాయకులు అంతా కలసి నడిపే విధంగా ఈ కొత్త రకమైన రూపుని పార్టీకి అందిస్తున్నారని అంటున్నారు. ఏవైనా అనుకోని అవాంతరాలు ఏర్పడినా ఇబ్బందులు లేకుండా పార్టీ ముందుకు సాగాలని జగన్ ఆలోచిస్తున్నారని అంటున్నారు. పార్టీలో గత పరిస్థితులు ఇపుడు లేవని..అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారనే గుసగుసలు పార్టీవర్గాల్లో విన్పిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తట్టుకుని నిలబడేలా క్యాడర్ బేస్డ్ గా లీడర్ ఓరియేంటెడ్ గా పార్టీని తీర్చిదిద్దాలని జగన్ చూస్తున్నారని టాక్. మరి ఈ కొత్త రకమైన విధానం సక్సెస్ అయితే ఓకే గానీ, చిక్కుల్లా అందరికీ బాధ్యతలు ఇస్తే ఎవరు ఏంచేస్తారో అన్న సందేహం పార్టీ అధినేత జగన్ ను వెంటాడుతోందట. ఏది ఏమైనా వైసీపీ అధినాయకత్వం పార్టీని పటిష్టపరిచేందుకు సరికొత్త ఆలోచనలు చేస్తున్నట్లు పార్టీవర్గాల్లో చర్చ నడుస్తోంది

## దివ్యక్షేత్రం జయలక్ష్మీపురం

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక సాయం చేశారు

**ఉగ్రవాదులకు శిక్ష తప్పదు**

కశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి అకారణంగా చంపడం సరికాదని గణపతి సచ్చిదానంద స్వామీజీ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు తప్పకుండా శిక్ష పడుతుందని అన్నారు. అమాయకులను చంపి హింసను ప్రేరేపించడం సరికాదన్నారు. ఆ సంఘటన చూసిన తర్వాత నా మనసుకు చాలా బాధ కలిగిందని కులాలు మతాలు సమాజంలో ఇంకా ఉండడం తనకు ఎంతగానో ఆవేదన కలిగిస్తుందని ప్రజలందరూ మారాలని కులాలు, మతాలకు అతీతంగా జీవనం సాగించాలని గణపతి సచ్చిదానంద స్వామీజీ హితబోధ చేశారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఉగ్రవాదం ఏరి పారేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని ప్రపంచమంతా ప్రశాంతంగా ఉండాలని అందరికీ మంచి జరగాలని అమ్మ జయలక్ష్మి మాత ను వేడుకున్నానని అమ్మ ఆశీస్సులతో ప్రపంచమంతా ప్రశాంతంగా ఉంటుందని గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు

**స్వామీజీ.. రేపు, ఎల్లుండి బొమ్మేపర్తిలోనే..**

గణపతి సచ్చిదానంద స్వామీజీ శనివారం, ఆదివారం బొమ్మేపర్తిలోనే ఉంటారని ట్రస్టు సభ్యులు తెలిపారు. రెండు రోజులు కూడా ఆశ్రమంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు పలు రకాల పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జయలక్ష్మి పురంలో ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి కుటుంబ సమేతంగా స్వామీజీని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు ఇతర రాజకీయ పార్టీ నాయకులు స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు

## భారతదేశానికి తలమానికం అమరావతి



కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కారాలు తెలియచేశారు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు ప్రసాదించాలని పవన్ దేవతామూర్తిని ప్రార్థించారు. అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని పవన్ చెప్పారు. అమరావతి పనులు పు:న ప్రారంభమవుతున్న శుభసందర్భంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు పవన్ ధన్యవాదాలు తెలియచేశారు. గత ఐదేళ్లలో పడిన గాయాలు మనందరికీ గుర్తున్నాయి. ఎన్నో అవమానాలు, గాయాలు అమరావతి రైతులు అనుభవించారని పవన్ అన్నారు. "గత ఐదేళ్ల అమరావతి రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. లాఠీ దెబ్బలు కూడా తిన్నారు. అమరావతి రైతులు మరిచిపోలేని పోరాటం చేశారు. అమరావతే ఏపీ రాజధానిగా ఉంటుందని ఆనాడు మాట ఇచ్చాం. ఇచ్చిన మాటకు కట్టుబడి మళ్లీ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీతో రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభం చేసుకుంటున్నాం. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచిపెట్టేసింది. అయితే, ధర్మయుద్ధంలో అమరావతి రైతులు విజయం సాధించారు" అని పవన్ అన్నారు. అమరావతి రైతుల త్యాగాలు మరిచిపోలేనివని చెప్పిన పవన్.. ఉద్యమంలో అమరావతి మహిళా రైతుల పాత్ర కీలకమన్నారు. అమరావతి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని చెప్పిన పవన్... రాజధాని రైతుల త్యాగాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవిస్తుందని పవన్ ఆకాంక్షించారు. రాజధాని రైతులు భూములు మాత్రమే ఇవ్వలేదు.. రాష్ట్రానికి ఒక భవిష్యత్ ఇచ్చారని పవన్ కల్యాణ్ కొనియాడారు. రాళ్లు, రప్పల్లో మహానగరాన్ని చూసిన వ్యక్తి చంద్రబాబు అని పవన్ చెప్పారు. సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా సృష్టించారో.. అమరావతిని కూడా అలాగే అభివృద్ధి చేస్తారని పవన్ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఉగ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని పవన్ గుర్తు చేశారు. ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనమని పవన్ స్పష్టం చేశారు.

## నరేంద్ర మోదీ ఓ మిస్సైల్

-మొదటిపేజీ తరువాయి

వంద పాకిస్తాన్‌లకు సమాధానం చెప్పగలిగే ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉందని, ఆ మిస్సైల్ నరేంద్ర మోదీ అని కొనియాడారు. సింహం ముందర ఆటలు ఆడకూడదు.. ఆడితే మన సింహం నమో కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్‌లోనే పాకిస్తాన్ మిస్సింగ్ కావడం ఖాయమన్నారు. పాకిస్తాన్ ఆర్మీలో పని చేసే వారు కొంతమంది రాజీనామాలు చేశారని, మరికొంతమంది సెలవులో వెళ్లిపోయారని చెప్పారు. అది నరేంద్ర మోదీ పవర్ అంటూ కొనియాడారు. ప్రపంచం మొత్తం ప్రధాని మోదీకి మద్దతు ఇస్తోందన్నారు. కేంద్రం కులగణన చేయాలని నిర్ణయం తీసుకుందని.. ఇది నిర్ణయం కాదని, ఇది ఒక సంచలనమని మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ అన్నా... అమరావతి అన్నా ఎంతో ప్రేమ అని అన్నారు. అందుకే ప్రధాని ఢిల్లీలో ఎంతో బిజీగా ఉన్నా కూడా కార్యక్రమానికి హాజరయ్యారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభాత్వాన్ని 94 సీట్లతో ప్రజలు గెలిపించారని, అందుకే ప్రధాని మోదీ.. ఆంధ్రప్రదేశ్ కోరిన అన్ని కోరికలనూ తీరుస్తున్నారని చెప్పారు. ఇటీవలే విశాఖపట్నంలో రైల్వే జోన్, ఎన్‌టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్‌కు నిధులు కేటాయించారని గుర్తు చేశారు. అలాగే విశాఖ ఉక్క ఫ్యాక్టరీని కూడా కాపాడారని తెలిపారు. ఇప్పుడు అమరావతికి వచ్చి నిధులే కాకుండా.. పనులు కూడా ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. వైసీపీ పాలనలో వ్యక్తిగత కక్షతో అమరావతిని చంపేయాలని చూశారని మంత్రి నారా లోకేష్ అన్నారు. వైసీపీ పాలనలో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు. జై అమరావతి అన్నందుకు గతంలో బయట తిరగలేని పరిస్థితి ఉండేదని చెప్పారు. ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిని ఎవరూ ఆపలేరని తెలిపారు. ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ కార్యక్రమాలు ఆపలేదని నారా లోకేష్ పేర్కొన్నారు.

## ముగిసిన త్రీమెన్ కమిటీ ప్రాథమిక విచారణ

విశాఖ :సింహాచలంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతిచెందిన దుర్ఘటనలో త్రీమెన్ కమిటీ ప్రాథమిక విచారణ ముగిసింది. దీనిపై ప్రభుత్వానికి రేపు(శనివారం) నివేదిక ఇవ్వనుంది త్రీమెన్ కమిటీ. దీనివలో భాగంగా త్రీమెన్ కమిటీ చైర్మన్, మున్సిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ ' సింహాచలం దుర్ఘటనపై రేపు ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం. ప?మ్రాదానికి కారణమైన గోడను నోటి మాటతో కట్టేశారు. గోడ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవు. విచారణలో భాగంగా వివిధ శాఖల వారిని విచారించాం. వైదిక నియమాలను ఉల్లంఘించినట్లు ఆలయ అర్చకులు చెప్పారు. ఆగమ శాస్త్రపరమైన సలహాలు లేకుండానే గోడ నిర్మించారని వైదికులు మా దృష్టికి తీసుకొచ్చారు. మాస్టర్ ప్లాన్ ఉల్లంఘనలు కనిపించాయి. ఎవరి అనుమతిలో మాస్టర్ ప్లాన్ పై నిర్ణయాలు తీసుకున్నారో తేలాలి. ప్రసాద్ స్కీం పనులు గత ఏడాది ఆగస్టులో పూర్తి కావాల్సి ఉంది. ఆలస్యానికి కారణం ఏంటని అడిగితే భిన్నమైన సమాధానాలు వచ్చాయి. అధికారుల మధ్య సమన్వయంపై ఉ?న్నతాధికారులతో మాట్లాడాలి' అని స్పష్టం చేశారు. కాగా, సింహాచలం చందనోత్సవంలో గోడ కుప్పకూలి ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. రూ.300 టికెట్ కౌంటర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఇటీవలే అక్కడ గోడ నిర్మించారు. గోడ నాసిరకంగా నిర్మించడం వలనే కూలిపోయిందని అధికారులు భావిస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున 2-3 గంటల మధ్య రూ.300 క్యూ లైన్‌లో ప్రమాదం జరిగింది. ఈ

# కాకతీయ విద్యానికేతన్ SSC 2024-25 సక్సెస్ మీట్.

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 2:** ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ విద్యార్థులు 2024 - 25 పదవ తరగతి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వరుసగా మూడవసారి అద్భుతమైన ప్రదర్శన కనబరిచి 68 మంది విద్యార్థులకు గాను 68 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ తో 100 శాతము ఉత్తీర్ణత సాధించడంతో పాటు 595 అత్యధిక మార్కులు సాధించి శ్రీ సత్యసాయి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన శుభసందర్భంగా పాఠశాల ఆవరణలో సక్సెస్ మీట్ అభినందన సభ జరిగింది. పాఠశాల ఫౌండర్ శ్రీ శెట్టిపి రామిరెడ్డి గారి అధ్యక్షత లో జరిగింది. ముఖ్య అతిథులుగా ధర్మవరం మండల విద్యాశాఖాధికారి శ్రీ గోపాల్ నాయక్ ,ధర్మవరం పట్టణ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రెడ్డప్ప, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. జయచంద్రా రెడ్డి,

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కాకతీయ పాఠశాల నందు 68/68 విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం, పాఠశాల విద్యార్థులు 595, 590, 584, 583, 579 ఇలా వరుసగా అద్భుతమైన ఫలితాలు సాధించడం అభినందనీయమని, హర్షనీయమని అన్నారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో శ్రమించి, రాణించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన సభలో అత్యుత్తమ మార్కులు సాధించిన

యు.విష్ణు 595, పి.

లిఖిత 590, మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విష్ణు, లిఖిత,లకు ముఖ్య అతిథులు మెమెంటోలు, నగదు బహుమతులు అందజేశారు. .వీరితోపాటు మొత్తం విద్యార్థులందరికీ మెమెంటోలు, అందజేశారు.



పాఠశాల ఫౌండర్స్ శెట్టిపి రామిరెడ్డి, చెన్న కృష్ణమ్మ, కరస్పాండెంట్ శ్రీమతి నిర్మలాదేవి, డైరెక్టర్స్ శెట్టిపి సూర్యప్రకాశ్ రెడ్డి, శెట్టిపి పద్మ చేతుల మీదుగా ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందమును, నాన్ టీచింగ్ బృందమును, మొత్తం పాఠశాల బృందమునకు పట్టు చీరలు బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## దోమాడ బాధితులను పరామర్శించి

# సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి





**- ఒక్కో బాధిత కుటుంబంబానికి 25కేజీల చొప్పున బియ్యం పంపిణీ**

**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 02:** దోమాడలో నిరుపేదల ఇళ్లు కూల్చివేసి 9 రోజులు గడుస్తున్నా బీజేపీ ఎమ్మెల్యే సొల్లు రామకృష్ణారెడ్డి, అధికార పార్టీకి చెందిన నాయకులు వచ్చి బాధితులను పరామర్శించలేదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) అనపర్తి కో-ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనా రాయణరెడ్డి ఎద్దేవా చేశారు.

దోమాడ గ్రామంలో గృహాలు కోల్పోయిన బాధితులను పరామర్శించి ఒక్కో బాధిత కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి బాధితులు పరామర్శకు రాకుండా ఇతర ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని దుయ్యబట్టారు. పేదల ఇళ్ల కూల్చివేత దారుణమని ప్రతి పేదవాడికీ ఇంటి స్థలం ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పించారు. ఆ ప్రకారం దోమాడలో 160 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. ఇంకా 40 మంది అర్హులు ఉన్నారన్నారు. ఎన్నికలు రావడంతో మిగిలిన వారికి పట్టాలు ఇవ్వలేకపోయామన్నారు. స్థానిక పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రైవేటు లేఔట్ అనుమతులు ఇవ్వాలని సూర్యనారాయణరెడ్డి అన్నారు. దౌర్జన్యంగా తెల్లవారుజామున పేదల ఇళ్లు కూల్చివేయడం దారుణమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో దోమాడ సర్పంచ్ మీనవల్లి శారదదేవి, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల రమణ, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, పార్టీ నాయకులు డొకుబుర్ర కృష్ణ, డి. అప్పారావు, పంపన రమణ, నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ సాంబత్తుల చంటి తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయే రోజు ఇది

**- ఆంధ్రుల రాజధాని అమరావతి.. అంతర్జాతీయ స్థాయిలో ఉంటుంది**

**- అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత**



**అంకుశం న్యూస్ అనంతపురం మే 2:** దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగావిభజిత ఆంధ్ర ప్రదేశ్ లో ఇది ఒక చరిత్ర గా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎంపీలు బి.కే.పార్ధసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్, శ్రావణి, పల్లె సింధూర రెడ్డి, ఎమ్.ఎస్.రాజు తదితరులతో కలసి ఆమె పాల్గొన్నారు. ప్రధానమంత్రి మోడీ పాల్గొన్న ఈ కార్యక్రమంలో తాము కూడా బాగం కావడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. గత ఐదేళ్లుగా రాజధాని పనులు ఆగిపోయాయని... అసలు మన రాజధాని ఏది అంటే చెప్పుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని... జగన్ రెడ్డి నిర్వాకం వల్ల ఆగిపోయిన ఈ పనులను... మళ్లీ ప్రధాని మోదీ పున:ప్రారంభం చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి బలమైన సంకల్పంతో... అమరావతి దేశంలో మహానగరాల చెంతన నిలుస్తుందని సునీత అన్నారు. ఈ పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు...

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**- జిల్లా కలెక్టర్ చేతన్**



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మే 2 :** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్నిపథ్ పథకం కింద మ్యూజిషియన్ ట్రేడ్‌లో ప్రవేశం కోసం ప్రీ-రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఉద్యోగ అవకాశం ఇప్పుడు 04 సంవత్సరాల సర్వీస్‌కు పరిమితం చేయబడిందని, ఆ తర్వాత ఎంపిక చేసిన అభ్యర్థుల్లో 25 శాతం శాశ్వత ప్రవేశం ఉంటుందని ఆయన వివరించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరంలోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 2 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, క్లో రేస్ కోర్స్ క్యాంప్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ మరియు 7 ఆర్మెన్ సెలక్షన్ సెంటర్‌లో మ్యూజిషియన్ ట్రేడ్ కోసం ప్రీ-రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహిస్తోందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ర్యాలీ కోసం 21 ఏప్రిల్ 2025న 11 గంటలకు ప్రారంభమైన 11 వెబ్ పోర్టల్ మే 2025న 5 గంటలకు వెబ్ పోర్టల్ https://agnipathvayo లో మూసివేయబడుతుందని తెలిపారు. ప్రొవిజనల్ అడ్మిట్ కార్డ్‌తో జారీ చేయబడిన రిజిస్టర్డ్ అభ్యర్థులు మాత్రమే రిక్రూట్‌మెంట్ ర్యాలీలో హాజరు కావడానికి అనుమతించబడతారని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులైన యువత సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటన ద్వారా కలెక్టర్ తెలిపారు.

## ధర్మవరం బీజేపీ మంత్రి

# సత్య కుమార్ సహాయం మరువలేనిది !

**సీనియర్ బీజేపీ నాయకులు డి. వి. శ్యామ్ రావు**

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 2:** బీజేపీ కుటంబ సభ్యులు కు శ్యామరావు చేయు నమస్కారములు గత నెల 22/4/25 నాడు నేను విజయవాడ కి మంత్రి ని కలవడానికి ట్రైన్ లో వెళ్తూ యర్రగుంట స్టేషన్ లో క్రింద పడిపోవడము జరిగినది తలకు బలమైనా గాయము అయినది. వెంటనే శ్రీ హరీష్ గారికి ఫోన్ చేయడము జరిగినది . వారు వెంటనే ప్రక్క స్టేషన్ ప్రొద్దుటూరు లో దిగమని తెలిపి అక్కడికి అంబులెన్సు డాక్టర్, వారి స్నేహితులను స్టేషన్ కి పంపి నాకు హాస్పిటల్ లో అడ్మిట్ చేయడము జరిగినది . వారు చేసిన ఈ సహాయము నేను నా కుటుంబసభ్యులు మా జీవిత కాలం గుర్తు పెట్టుకొని వారికి రుణ పడిఉంటాము శ్రీ ఒంటెల శ్రీనివాసులు వచ్చి రాత్రి, 2 గంటల వరుకు హాస్పిటల్ ఉండడము జరిగినది విషయము తెలుసుకొన్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఉత్తర ప్రదేశ్ నుండి ఫోన్ చేసే దైర్యము చెప్పడము జరిగినది



వీరికి ధన్యవాదములు తెలుపుకొంటున్నాను ప్రస్తుతం బెంగుళూరు లో యలహంకా స్పర్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాను పూర్తిగా నయమావుతూనే యధావిధిగా అన్ని కార్యక్రమములో పాల్గొంటానని మనవి చేస్తున్నాను

## ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి స్వాగతం పలికిన ఎంపి కేశినేని శివనాథ్

**- భావితరాల భవిష్యత్తు అమరావతి రాజధాని**

**- డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఆంధ్రుల కలల రాజధానికి మళ్లీ జీవం**



**అంకుశం న్యూస్ విజయవాడ మే 2:** అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకి శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఘన స్వాగతం పలికారు. కేరళ లోని తిరువనంతపురం నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి పీఎం మోదీ చేరుకున్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు పీఎం నరేంద్రమోదీకి ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అమరావతి రాజధాని భావితరాల భవిష్యత్తుగా తయారు కానుందని ఒక ప్రకటనలో పేర్కొన్నరు. గత ప్రభుత్వ దుర్మార్గ పాలన వల్ల ఆగిన పోయిన రాజధాని నిర్మాణ పనులకి డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల మళ్లీ జీవం వచ్చిందన్నారు. ఐదు కోట్ల మంది ప్రజల కల సాకారం కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గ్లోబల్?సిటీగా అమరావతి అవతరించనుందని పేర్కొన్నారు.

## అమరావతి కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ జీ ని కలిసిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 2:** రాష్ట్ర రాజధాని అమరావతి పుననిర్మాణం కార్యక్రమం లో ముఖ్య అతిధి గా హాజరైన భారత ప్రధాని నరేంద్ర మోడీ జీ ని మర్యాద పూర్వకముగా కలిసిన ధర్మవరం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ కలిసి ముచ్చటించడం పట్ల ధర్మవరం బీజేపీ నాయకులు కె హరీష్ బాబు సీనియర్ నాయకులు డి వి శ్యామ్ రావు జింకా చంద్ర శేఖర్, జింకా రామాంజనేయులు, డోలా రాజారెడ్డి తదితరులు హర్షం ప్రకటించారు.

## ప్రధాని నరేంద్ర మోడీ సభలో సందడి చేసిన పరిటాల సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం మే 2:** ఏపీ భవిష్యత్తును మారుస్తూ, ప్రపంచ స్థాయి రాజధాని నగరానికి బీజం పడిన శుభతరుణం. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరైన అమరావతి నగర పునఃనిర్మాణ కార్యక్రమానికి సహచర ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరైన రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ ఆమెతోపాటు అనంతపురం జిల్లా శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి బండారు శ్రావణి ఇతర ప్రజాప్రతితులు ఉన్నారు

## చలివేంద్రంలో బటర్ మిల్క్, అంగన్వాడీ పిల్లలకు పుస్తకాలు పలకలు, వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు, భోజనాలు పంపిణీ





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే02:** పందలపాక గ్రామానికి చెందిన కొవ్వూరి కిరణ్ రెడ్డి క్రాంతి దంపతులు కుమారుడు కొవ్వూరి శ్రీ శైలేష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యములో బగలాముఖి అమ్మవారి చలివేంద్రంలో బాటసారలకు బట్టర్ మిల్క్ పంపిణీ చేయడమే కాకుండా అంగనవాడి పిల్లలకు పుస్తకాలు పలకలు కనికలు బట్టర్ మిల్క్ బిస్కెట్స్ పంపిణీ చేయడంతో పాటు శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళ వృద్ధాశ్రమంలో 25 కేజీలా బియ్యం , గ్లూకోజ్ , బిస్కెట్స్ రస్కులు , సాయంత్రం భోజనాలు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమములో సంస్థ ప్రతినిధులు డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి , చేవలి శ్రీనివాస్, తాడి చంద్రశేఖర్ రెడ్డి, చింతా వీరారాఘవ రెడ్డి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## గ్రంథాలయాలు భవిష్యత్తు

# తరాలకు విజ్ఞాన కేంద్రాలుగా మారాలి

– : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ







**అంకుశం న్యూస్ అనంతపురం, మే 02 :** గ్రంథాలయాలు భవిష్యత్తు తరాలకు విజ్ఞాన కేంద్రాలుగా మారాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు పర్సన్ ఇంచార్జ్ జిల్లా గ్రంథాలయ సంస్థ వారు జిల్లాలోని 79 గ్రంథాలయాలకు సంబంధించిన గ్రంథాలయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయ అధికారులు అందరూ నిర్ణీత సమయంలో గ్రంథాలయాలను తెరిచి ఉంచాలని, గ్రంథాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రంథాలయ పన్నుల మీద ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సంబంధించిన పంచాయతీ మరియు మున్సిపాలిటీ వారి నుంచి నిర్ణీత సమయంలో వసూలు చేయాలని తెలిపారు. అలాగే గ్రంథాలయాలను ఆదర్శ గ్రంథాలయాలుగా మార్చుటకు ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరముల గురించి పాఠకులకు అవగాహన కల్పించి, చదువుతున్న పిల్లలకు చక్కటి నైపుణ్యాలను కల్పించాలని తెలియజేశారు. పోటీ పరీక్షలకు తయారవుతున్న అభ్యర్థులకు వారి యొక్క సమయానుగుణంగా గ్రంథాలయాలను తెరచి ఉంచి వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించవలసిందిగా తెలిపారు. ఆసక్తి ఉన్న పదవీ విరమణ ఉద్యోగుల నుంచి స్వచ్ఛందంగా సేవ దృక్పథం కలిగి ఉన్న వారిని రిసోర్స్ పర్సన్ లుగా ఎంపిక చేసి గ్రంథాలయాలకు వచ్చే విద్యార్థులకు డ్రాయింగ్, నృత్యము, పెయింటింగ్, సంగీత వాయిద్యాల శిక్షణ మరియు బోధన తరగతులను అందించాలన్నారు. అలాగే గ్రంథాలయాల్లో కనీస వసతులైన టాయిలెట్స్ లైటింగ్ ఫ్యాన్స్ మరియు త్రాగు నీటి వసతులు ఉండునట్లుగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అలాగే గ్రంథాలయ అధికారులకు ఏమైనా సమస్యలు ఉన్నచో వాటిని తమ దృష్టికి తీసుకువచ్చినచో వెంటనే పరిష్కారం చేయుటకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రంథాలయాలు భావితరాలకు విజ్ఞాన కేంద్రాలుగా మారాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జిల్లా గ్రంథాలయ శాఖ మరియు ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయ అధికారులందరూ పాల్గొన్నారు

## సేవ్ ఆర్ డి టి అనే

# ఒకే ఒక ఎజెండాతో ముందుకు కదరాలి


– సమావేశంలో మాట్లాడుతున్న పి ఎస్ యువిద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర




**అంకుశం న్యూస్ ధర్మవరం మే 2:** సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో సేవ్ ఆర్డిటి పేరుతో సంఘాలు విద్యార్థి సంఘాలు కుల సంఘాలు విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశాయిఈరోజు ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవ్ ఆర్ డి టి కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది మంజుల నరేంద్ర మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఐదు దశాబ్దాలుగా లక్షలాది పేద కుటుంబాల్లో వెలుగులు నింపి జిల్లా రూపురేఖలను మార్చినటువంటి ఆర్డిటి సంస్థకు విదేశీ సంస్థల నుంచి నిధులు రాకుండా ఆపేసింది. ఆర్డిటి సంస్థ మనుగడను ప్రశ్నార్థకం చేసింది కేంద్ర ప్రభుత్వం. ఈ సమావేశంలో ప్రధానంగా ఆర్డిటి సంస్థను కాపాడుకునేందుకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది

## ఆర్డీటి కోసం పోరాటం చేయాల్సిందే

### అఖిల పక్ష కమిటీ నిర్ణయం



**అంకుశం న్యూస్ అనంతపురం మే 2:** అభివృద్ధి పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సేవలందిస్తున్న ఆర్డీటి కోసం పోరాటాలు చేయాల్సిందేనని అఖిలపక్ష కమిటీ నిర్ణయం తీసుకుంది. శుక్రవారం నగరంలోని ఆర్ & బి గెస్ట్ హౌస్ నందు వివిధ కుల ప్రజా సంఘాలు ఆర్డీటి కాపాడుకుందాం అనే అంశంపై అఖిలపక్ష కమిటీగా ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలను ఆర్థిక,చైతన్య,సామాజిక రంగాలలో ముందుకు తెస్తున్న ఆర్డీటికి విదేశాల నుండి నిధులు రాకుండా అడ్డుకోవడం అన్యాయమన్నారు. పేద ప్రజల ఆర్డీటి కోసం మే 5నుండి12వరుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కుల ప్రజా సంఘాలతో కలిసి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తీర్మానించారు. కార్యక్రమంలో సాకే హరి,రామన్న. మందల రమేష్. సాకే చిరంజీవి. కోట్ల గంగాధర్. కెపి రాజు. దాసరి ఆదినారాయణ. సుగామంచి శ్రీనివాసులు. బేడ బుడగ జంగం అంజి. రవి నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రికి... అందాల భామలు

**మహబూబ్ నగర్ :** హైదరాబాద్ మే 7 నుండి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. 120 దేశాల నుండి 140 మంది పోటీదారులు హాజరుకానున్నారు. తెలంగాణ సంస్కృతిని చాటేలా పర్యాటక ప్రాంతాల సందర్శన, విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోటీల్లో పాల్గొనే అందాల భామలను రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. తొలుత 21 పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని భావించినప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహబూబ్‌నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రిని కూడా ఈ జాబితాలో చేర్చారు. హైదరాబాద్ నగరం త్వరలో అంతర్జాతీయ అందాల పోటీలకు వేదిక కానుంది. 72వ మిస్ వరల్డ్ పోటీలు మే 7వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి దాదాపు 120 దేశాల నుండి 140 మందికి పైగా పోటీదారులు.. ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈసారి పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. విదేశీ అతిథులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు పర్యాటక శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. పోటీల్లో పాల్గొనే అందాల భామలను రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. తొలుత 21 పర్యాటక ప్రాంతాలను సందర్శిం చాలని భావించినప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహబూబ్‌నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రిని కూడా ఈ జాబితాలో చేర్చారు. దీంతో సందర్శించే ప్రాంతాల సంఖ్య 22కు చేరుకుంది.

# మాయం కానున్న మూసీ మురుగు



**హైదరాబాద్ :** మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ ప్రాజెక్టును చేపట్టింది. రూ. 3,100 కోట్లతో రెండు దశల్లో ట్రంక్ లైన్లు నిర్మించనున్నారు. 80 శాతం మురుగు మూసీలోకి చేరుతుండటంతో.. 39 అదనపు ఎస్టీపీలను నిర్మించనున్నారు. నిధుల సమీకరణకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరం, దక్షిణం వైపు ట్రంక్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం మూసీ నదిలోకి నేరుగా మురుగు నీరు వదలడం వల్ల శుద్ధి కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. ట్రంక్ లైన్లు నిర్మించడం ద్వారా మురుగు నీటిని సేకరించి.. శుద్ధి కేంద్రాలకు తరలించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు. హైదరాబాద్ నగరవాసులకు ఇబ్బందికరంగా మారిన మూసీ నది మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్‌డీసీఎల్) విస్తృత ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. మూసీ నదికి ఇరువైపులా భారీ మురుగు ట్రంక్ లైన్లను నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రెండు దశల్లో రూ. 3,100 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో జలమండలి ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి.. మురుగు కలుస్తున్న ప్రాంతాలను గుర్తించి.. లోటుపాట్లను విశ్లేషించిన తర్వాత కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఎంఆర్‌డీసీఎల్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న మురుగు నీటిలో 80 శాతం మూసీ నదిలోకి చేరుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) మధ్యలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న నది పూర్తిగా మురుగుతో నిండిపోయింది. గతంలో జంట జలాశయాల నుంచి నార్సింగి వరకు కొంతవరకు స్వచ్ఛమైన నీరు కనిపించేది. అయితే.. ఎగువ ప్రాంతాల్లో జనావాసాలు పెరగడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు నదికి ఇరువైపులా 45 కిలోమీటర్ల మేర 2,000 మిమీ నుంచి 2,600 మిమీ డయా పైపులైన్లతో మురుగును మళ్లించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ. 3,100 కోట్ల వ్యయంతో డీపీఆర్ కూడా సిద్ధమైంది. ఆ ప్రణాళికను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం నగరంలో 52 మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) ఉండగా.. సివరేజీ మాస్టర్ ప్లాన్ ప్రకారం మరో 39 ఎస్టీపీలు నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్టీపీలను నిర్మించి, ట్రంక్ లైన్లకు అనుసంధానం చేయడం ద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సమీక రణపై ఎంఆర్‌డీసీఎల్ దృష్టి సారించింది. పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరిస్తూ నిధుల కోసం దరఖాస్తు చేశారు. త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధానమంత్రి కి స్వాగతం
## పలికిన వారిలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 02:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవం సందర్భంగా అమరావతి విచ్చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి సభ ప్రాంగణం వద్ద స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పేమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ తో కలిసి స్వాగతం పలికిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉన్నారు

## రాయవరం లో పేదలకు కోసం కంటివైద్యశిబిరం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 02:** ఫణి కృష్ణారెడ్డి సత్తివీరరాఘవరెడ్డి సౌజన్యంతో 25 వ కంటి వైద్య శిబిరం లో 160 మంది వైద్యపరీక్షలుచేసి 35 మందికి ఆపరేషన్ లు నిమిత్తం కాకినాడ తీసుకెళ్ళారు. ఈసందర్భంగా ఫణి కృష్ణారెడ్డి సత్తివీరరాఘవరెడ్డి లు మాట్లాడుతూ ఈకార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి ముఖ్యంగా కిరణ్ కంటి ఆసుపత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసేవాకార్యక్రమాలో కాంచన అగరభక్తి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ భవన కార్మికులు సంఘం'సభ్యులు, కర్రితాతారావు, లంకచందు, కాంచన అగరబత్తి స్టేప్ పాల్గొన్నారు.

## కులగణనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పై
## ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల హర్షం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే02:** కేంద్ర ప్రభుత్వం జనాభా ...లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ భేటీలో నిర్ణయించడం పై నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్ భేటీ అనంతరం త్వరలో జన, కులగణన చేపడతామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయం అని తెలిపారు. కులగణన చేపడితే ప్రతీ నియోజకవర్గంలో, ప్రతీ గ్రామంలో ఎన్ని కులాలు ఉన్నాయి అనేది బహిర్గతం అవుతుందని. కులగణన వలన విద్య , ఉద్యోగం, రాజకీయ, సంక్షేమ రంగాల్లో ఏ కులానికి చెందాల్చిన వాటా ఆ కులానికి కచ్చితంగా దక్కుతుందని అన్నారు. భారత రాజ్యంగంలో 246 ఆధునీకరణ ప్రకారం ప్రతీ 10 సంవత్సరాలకు ఒకసారి కులగణన నిర్వహించాల్సి ఉందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఉద్యమ పోరాటాలు ఫలితమే కేంద్ర ప్రభుత్వం కులగణన పై సంచలన నిర్ణయం తీసుకున్నదని అన్నారు. త్వరలో ఆర్.కృష్ణయ్యను కలుస్తానని తెలిపారు. కులగణన పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లకు ధన్యవాదాలు తెలిపారు.

## సురేష్ శర్మ ఆధ్వర్యంలో
## ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 02 :** అద్వైత మత స్థాపన చార్యులు జగద్గురు ఆదిశంకరాచార్యులు జయంతిని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. అనపర్తి గ్రామంలోని సనాతన ధర్మ పరిరక్షణ సమితి గా విరజిల్లుతున్న శ్రీ బాల రాజేశ్వరి పీఠం సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆది శంకరుల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ శర్మ మాట్లాడుతూ సనాతన ధర్మమునకు ముప్పు ఏర్పడుతుంది ఈ పరిస్థితుల్లో వేద ప్రమాణికమైన సనాతన ధర్మ వైభవాన్ని పునరుద్ధరించడానికి ఆది శంకరాచార్యులు జన్మించారని వారి బోధనలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను సేవించడం ప్రతి మనిషి యొక్క ధర్మమని మానవులు ధర్మాలను కర్తవ్యాలను విడనాడ రాదని ప్రబోధించిన వ్యక్తి ఆదిశంకరాచార్యులు అన్నారు. ప్రపంచ శాంతికి ఆదిశంకరాచార్యులు అద్వైత మత బోధనలే కారణమని సనాతన ధర్మాన్ని కాపాడేందుకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాలినడకన ధర్మ ప్రచారాన్ని చేపట్టిన మహా గురువు ఆదిశంకరాచార్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా హైదరాబాద్ చెందిన బిహెచ్ఎల్ నారాయణరావు విజయలక్ష్మి దంపతులు రెడ్డి రామ మోహన రావు సర్వ లక్ష్మీ దంపతులు రెడ్డి సతీష్ నాగదేవర బాలాజీ శర్మ తదితరుపాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాద స్వీకరించారు.

## రాజకీయాల్లో కొత్త గీత

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజా వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపాయి. రాబోయే 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసురుతూ, కాంగ్రెస్ దీర్ఘకాల పాలనకు బలమైన సంకేతంగా కనిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఈ ధీమాకు మూలమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. కేసీఆర్ రాజకీయంగా ఒంటరిగా మారి, ఫార్మ్ హౌస్‌కే పరిమితమవుతారని,ఆయన రాజకీయ ప్రస్థానం ముగిసిపోతుందని ఘాటుగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తిని రేకెత్తించగా, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఇటీవలి ఎన్నికల్లో ఎదురైన ఓటములు, పార్టీలో అంతర్గత సమస్యలు రేవంత్ వ్యాఖ్యలకు బలం చేకూర్చాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఉప శీర్షిక 3: తెలంగాణ రాజకీయాల్లో కొత్త గీత రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతున్నాయా? కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తోంది.